**తెలంగాణలో 914 కోట్లతో 21 రైల్వే స్టేషన్ల పునరాభివృద్ధి**

కరీంనగర్ రైల్వే స్టేషన్‌కు
26 కోట్ల 60 లక్షలు
మంజూరు
-కరీంనగర్ పార్లమెంట్
సభ్యులు
బండి సంజయ్ కుమార్





2 లో




# మనం కరీంనగర్

జగిత్యాల- రాజన్న సిరిసిల్ల- పెద్దపల్లి -మంచిర్యాల- కొమురంభీమ్

సోమవారం | 7 | ఆగస్టు | 2023 | పేజీలు : 5

# జోరుగా అక్రమ ఫైనాన్స్‌ల దందా..

- పేదల నడ్డి విరుస్తున్న వడ్డీ
- అరెస్టులు చేసినా, తీరు మార్చుకోని వ్యాపారులు
- గుట్టుచప్పుడు కాకుండా దందా కొనసాగింపు
- బలైపోతున్న అమాయకపు ప్రజలు





రాజన్న సిరిసిల్ల, ఆగస్టు 6 (మనం న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లాలో అక్రమ ఫైనాన్స్ వ్యాపారం యధాతథంగా కొనసాగుతుంది. పోలీసులు పలుమార్లు దాడులు నిర్వహించి. వ్యాపారులపై చర్యలు తీసుకున్నప్పటికీ పూర్తిస్థాయిలో అడ్డుకట్ట వేయలేకపోతున్నారు. అక్రమ వడ్డీ వ్యాపారాలు నిర్వహిస్తోన్న సిరిసిల్ల ప్రాంతంలో ఇటీవలే కొంతమందిని అరెస్టు చేయగా, వ్యాపారులు మాత్రం అదేమీ పట్టనట్లుగా మళ్లీ అదే దందాను కొనసాగిస్తున్నారు. దేని దారి దానిదే అన్నట్టుగా ఫైనాన్స్ వ్యాపారులు గుట్టు చప్పుడు కాకుండా మళ్లీ అదే దందాను నడిపిస్తున్నారు. కొందరు అధిక వడ్డీలకు అప్పులు ఇస్తూ ప్రజలను డబ్బుల కోసం ముప్పు తిప్పలు పెడుతున్నారు. అనుమతి లేకున్నా ఫైనాన్సులు నిర్వహిస్తూ కోట్లాది రూపాయలు దండుకుంటున్నారు. గతంలో కేవలం పెద్ద పట్టణ ప్రాంతాలకు మాత్రమే పరిమితమయ్యే ఫైనాన్స్ దందా ఇప్పుడు అంతటా వ్యాపించింది. గ్రామీణ ప్రాంతాల్లోని పేదలు, వ్యవసాయ కార్మికులు, రైతులను లక్ష్యం చేసుకుని ఫైనాన్స్ వ్యాపారులు మూడు పువ్వులు ఆరు కాయగా కొనసాగిస్తూ యథేచ్ఛగా సొమ్ము చేసుకుంటున్నారు. రోజువారీగా, వారం రోజులకోసారి చిట్టీలు వసూలు చేస్తున్నారు. ఒకవేళ సమయం లోపు కట్టకకపోతే తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. పేద మధ్యతరగతి ప్రజలు, చిరువ్యాపారులు ఆర్థిక అవసరాలను ఆసరా చేసుకొని అధిక వడ్డీలకు అప్పులు ఇస్తున్నారు. చెల్లింపులో ఒక నెల ఆలస్యమైనా ఇంటి ముందుకు వచ్చి నానాగొడవ చేస్తున్నారు. బెదిరింపులకు పాల్పడుతూ దాడులకు దిగుతున్నారు. అయినా అధికారులు పట్టించుకోవడం లేదు. అక్రమంగా ఫైనాన్సులు, చిట్టీలు నిర్వహిస్తున్నప్పటికీ అడ్డుకట్ట వేయడంలో పోలీసులు అడ్డుకట్ట వేయలేక పోవడంతో అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వ్యాపారులు ప్రజల నుంచి అధిక మొత్తంలో వడ్డీలు గుంజుతూ మిగతా 2లో..

---

# గృహలక్ష్మి పథకం దరఖాస్తుల స్వీకరణ

## జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

మంచిర్యాల, ఆగస్టు 6(మనం న్యూస్)సోమవారం నుండి ఈనెల 10వ తేదీ వరకు గృహలక్ష్మి పథకం దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు. సొంత ఇంటి స్థలం కలిగి ఉండి ఇల్లు నిర్మించుకునే ఆర్థిక స్తోమత లేని వారికి ప్రభుత్వం ఇల్లు నిర్మించుకునేందుకు 3 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించేందుకు గృహ లక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని, పథకం అమలుకు మార్గదర్శకాలను జారీ చేసిందని తెలిపారు. జిల్లాలోని 3 అసెంబ్లీ నియోజకవర్గాలకు 9 వేల 4వందల ఇండ్లను మంజూరు చేయడం జరిగిందని, గృహలక్ష్మి పథకం లబ్ధి కోసం అవసరమైన వారు చేసుకోవాలని తెలిపారు. జిల్లాలోని తహసిల్దార్, మున్సిపల్ కార్యాలయాలు, జిల్లా కలెక్టరేట్లో ప్రత్యేక గృహలక్ష్మి కౌంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని, అర్హత గల అభ్యర్థులు సకాలంలో దరఖాస్తు చేసుకొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.



# తెలంగాణలో 914 కోట్లతో 21 రైల్వే స్టేషన్ల పునరాభివృద్ధి

## కరీంనగర్ రైల్వే స్టేషన్ కు 26 కోట్ల 60 లక్షలు మంజూరు -కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్




కరీంనగర్ బ్యూరో,ఆగస్టు6( మనంన్యూస్): దేశంలో ఎక్కడ ఏ అభివద్ధి కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టిన ఆపథకం మొదలుకొని పూర్తయ్యే వరకు పూర్తి నిధులను మంజూరు చేసుకోవడం జరుగుతుందని కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ తెలిపారు.25 వేల కోట్లతో దేశంలోని508 రైల్వే స్టేషన్లలో ఆధునీకరణ అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా దేశంలోని 508 రైల్వే స్టేషన్ల అభివద్ధి కార్యక్రమాన్ని వర్చువల్ విధానం ద్వారా భారత ప్రధాని నరేంద్రమోది ప్రారంభించగా కరీంనగర్ రైల్వే స్టేషన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ విశిష్ట అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 508 రైల్వే స్టేషన్లలో 25వేల కోట్లతో అమృత్ భారత్ స్టేషన్ పథకం ద్వారా రైల్వే స్టేషన్లను పునరాభివృద్ధి చేయడం జరగనుందని,తెలంగాణలోని 39 రైల్వే స్టేషన్లకు గాను మొదటి విడతలో 914 కోట్లతో 21 రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేసుకోవడం జరుగుతుందని తెలిపారు. రైల్వే స్టేషన్లలో అత్యధూనాతనమైన వసతులు, వెయిటింగ్ హాల్స్ ఉచిత



వైఫై, మెరుగైన లైటింగ్ , అప్ గ్రేడ్ పార్కింగ్, వ్యాంగులకు అనుకూలమైన మౌలిక సౌకర్యాలు తదితర ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. గతంలో విడతల వారిగా పథకాల అమలు కొరకు నిధులను మంజూరు చేస్తే, ప్రస్తుతం అభివృద్ధి కార్యక్రమాలను నిర్దేశించుకున్న తేదీలోగా పూర్తిచేసేలా సంపూర్ణంగా నిధులన మంజూరు చేసుకోవడం జరుగుతందన్నారు. కరీంనగర్ జిల్లాలోని రైల్వే స్టేషన్ ను అత్యాదునిక ప్లాట్ ఫాం, రెస్ట్ రూం, లాంజేస్ మొదలగు అన్ని రకాల సౌకర్యాలతో అత్యంత సుందరంగా తీర్చిదిద్దడానికి 26 కోట్ల 60 లక్షల పూర్తి నిధులను కేటాయించడం జరిగిందని తెలిపారు. కరీంనగర్ నుండి హసన్ పర్తి మీదుగా హన్మకొండ వరకు రైల్వే లైను కొరకు 20 కోట్ల కేటాయించి సర్వే పనులు ప్రారంభించకోవడం జరిగిందన్నారు. సర్వే పూర్తయిన తరవాత కొత్తరైల్వే లైను సాకారం చేసుకోవడం జరుగుతుందని తెలిపారు. 50 కోట్లతో బిజిగిరిషరీఫ్ – జమ్మికుంట అర్వోబి, మనోహరబాద్–కొత్తపల్లి రైల్వే లైను నులో 12 ఆర్వోబి లను పూర్తిచేసుకోవడం జరిగిందని అదే విధంగా ఖాజీ పేట్–బలార్షాలో 4 ఆర్వోబిలు మంజూరు చేసుకోవడం జరిగిందని తెలిపారు. కరీంనగర్– తీగలగుట్టపల్లి ఆర్వోబి పనుల కొరకు నిధులను కేటాయించడం జరిగిందని తెలిపారు. సేతుబందు పథకం ద్వారా ప్రయాణికులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రధాని నరేంద్రమోది వర్చువల్ గా అమృత్ భారత్ స్టేషన్ల పనులను ప్రారంభించి తన సందేశాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ ఆర్డిఓ కే.మహేష్ రైల్వే శాఖ అధికారులు కృష్ణారెడ్డి, కౌశల్ పాండే, ఐ ఎస్ ఆర్ మూర్తి, కార్పోరేటర్లు లావణ్య శ్రీనివాస్, జితేందర్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## సరస్వతీ శిశు మందిర్ పాఠశాలకు 4 లక్షల విరాళం అందజేత



కరీంనగర్,ఆగస్టు6 (మనం న్యూస్): శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఉన్నత పాఠశాలలో నూతనంగా నిర్మిస్తున్న భవన నిర్మాణానికి చందా అంజయ్య -పరమేశ్వర్‌లు 4లక్షల రూపాయలు విరాళం అందజేశారు. పాలక మండలి సభ్యులు ఎలగందుల సత్యనారాయణ , పూర్వవిద్యార్థి బొల్లం మహేష్ , ప్రధానాచార్యులు సముద్రాల రాజమౌళి వారిని సన్మానించారు. పాఠశాల అధ్యక్షులు బల్మూరి కరుణాకర్ రావు , కార్యదర్శి ఇంజనీర్ కోల అన్నారెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

## పండ్లు దుప్పట్లు పంపిణీ చేసిన పి .పి సంజీవరెడ్డి



ఇల్లందకుంట, ఆగస్టు6( మనం న్యూస్): మండల కేంద్రంలోని శ్రీరామ సాయి వృద్ధాశ్రమంలో ఇల్లందకుంట మండలం మల్లన్నపల్లి గ్రామానికి చెందిన ప్రభుత్వ న్యాయవాది కనుకుల సంజీవరెడ్డి వృద్ధులకు పండ్లు,దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కనుకుల సంజీవరెడ్డి మాట్లాడుతూ దుప్పట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు.

## ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

చిగురుమామిడి,ఆగస్టు6 (మనంన్యూస్): మండల కేంద్రంలోని గాంధీ చౌరస్తా వద్ద ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు విశ్వబ్రాహ్మణ మండల కమిటీ ఆధ్వర్యంలోఆదివారం ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమంలో ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు .అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు బెజ్జంకి లక్ష్మణ్ శ్రీమూర్తి రమేష్ విశ్వబ్రాహ్మణ మండల అధ్యక్షుడు శ్రీరామోజు రాజ్ కుమార్ ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి సదాచారి, కోశాధికారి గుగ్గిళ్ళ వేణుమాధవ్, ఉపాధ్యక్షులు అనువోజు బాలకృష్ణ, ఆచారి చెల్లోజు బ్రహ్మాచారి, విశ్వకర్మ నాయకులు పోలోజు సదాచారి, రాంపల్లి వెంకట చారి, పెద్దపల్లి రవీంద్ర చారి, కనపర్తి బ్రహ్మానంద చారి, కందరపు మల్లేశం, సిలుమోజు శ్రీకాంత్ , రాజ్ కుమార్ కందుకూరి సత్యనారాయణ, లక్ష్మణ చారి, శ్రీరామోజు రాములు, గొల్లపెల్లి తిరుపతయ్య, శ్రీనివాస్, తిరుపతి ,సద్గుణ చారి, కందుకూరి శ్రీనివాస చారి, కందరపు నరసింహా చారి, వడ్లురి రాజు, అనువోజు చిరంజీవి, విశ్వనాథం సత్యనారాయణ, పోలోజు రమేష్ , వార్డు మెంబర్లు కంది తిరుపతిరెడ్డి, వంతడుపుల దిలీప్, జీల శ్రీకాంత్, చికోటి రమణయ్య అలయ చైర్మన్ గందే సంపత్, బొజ్జ మల్లేష్ బొల్లబత్తిని శ్రీకాంత్, పన్యాల ప్రభాకర్ రెడ్డి, చెరుకు నరసయ్య, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్‌కు ఘన స్వాగతం పలికిన శ్రేణులు



తిమ్మాపూర్, ఆగస్టు 6(మనం న్యూస్)కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని రేణికుంట టోల్ గేట్ వద్ద ఆదివారం బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ కు బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిషాని రామచంద్రంఆధ్వర్యంలోబిఎస్‌పి శేణులు ఘన స్వాగతం పలికాయి.ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ లు మంద బాలయ్య, మేకల రవీందర్ , జిల్లా అధ్యక్షులు నల్లాల శ్రీనివాస్ , జిల్లా ఉపాధ్య క్షులు ఏనుగుల లింగయ్య పటేల్, ప్రధాన కార్యదర్శి అక్కి బాలకిషన్, సంఘటన మంత్రి ఉల్లెంగుల మహేష్, అసెంబ్లీ ఇంచార్జ్ లు కుమ్మరి సంపత్, ఏగొళ్ల వెంకన్న గౌడ్, అసెంబ్లీ అధ్యక్షులు బోనగిరి ప్రభాకర్, ఉపాధ్యక్షులు మల్లయ్య, లింగాల శ్రీనివాస్, దేవరాజు, పార్టీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యాసంస్థల్లో పర్యావరణంపై ప్రత్యేక సిలబస్

### పాఠశాల పీఈటి సారథ్యంలోకార్యక్రమాలు

### డైరెక్టర్ పర్సనల్ ఎన్.బలరామ్

మంచిర్యాల, ఆగస్టు 6(మనం న్యూస్): సింగరేణి విద్యా సంస్థ ఆధ్వర్యంలో ఆరు జిల్లాల్లో నిర్వహిస్తున్న అన్ని కళాశాలలు, పాఠశాలల్లో పర్యావరణ అవగాహన, చైతన్యం పై ప్రత్యేక సిలబస్ ను బోధించనున్నామని సింగరేణి సంస్థ డైరెక్టర్ పర్సనల్ , ఫైనాన్స్ ఎన్.బలరామ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఏడాది పొడవున అనేక పర్యావరణ హిత కార్యక్రమాలు నిర్వహించడం కోసం ప్రతి తరగతి నుంచి ఒక చురుకైన విద్యార్థిని పర్యావరణ కెప్టెన్ గా ఎంపిక చేస్తున్నామని, పాఠశాల లేదా కళాశాల వ్యాయామ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో కమిటీలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.నేటి బాలలే రేపటి పౌరులు కనుక చిన్నతనం నుంచే పర్యావరణపైన అభిమానం, చైతన్యం కలిగించడం కోసం ఈ బృహత్ కార్యక్రమం చేపట్టినట్టు ఆయన పేర్కొన్నారు. దేశంలో ఇలా పర్యావరణ కెప్టెన్లను విద్యా సంస్థల్లో నియమించడం అత్యంత అరుదని సింగరేణి కాలరీస్ పర్యావరణహిత చర్యల్లో భాగంగా పిల్లల్లో పర్యావరణ స్పృహను కల్పించడం.. తద్వారా వారి తల్లిదండ్రుల ఆలోచన దృక్పథంలో మార్పును తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నట్లు వివరించారు. సింగరేణి విద్యాసంస్థల ఆధ్వర్యంలో పర్యావరణం పై స్ఫూర్తిదాయకంగా వివరించేందుకు పర్యావరణ సంస్థలైన డబ్ల్యు డబ్ల్యు ఎఫ్, బర్డ్ వాచర్స్, తెలంగాణ రాష్ట్ర అటవీ శాఖల నుండి సమాచారాన్ని బోధనాంశాలను సేకరించి సిలబస్ను రూ



పొందిస్తున్నారని తెలిపారు. వీటిలో క్విజ్, వ్యాసరచన కార్యక్రమాలు, విద్యార్థులకు పర్యావరణ పర్యటనలు, పర్యావరణ సంబంధించిన ముఖ్య దినాలను విద్యాసంస్థల్లో ఉత్సవాలుగా నిర్వహించడం, విద్యాసంస్థలు ప్లాస్టిక్ సంపూర్ణ నిషేధం వంటి కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. సింగరేణి కాలరీస్ ఎడ్యుకేషనల్ సొసైటీ వ్యాప్తంగా ఉన్న అన్ని పాఠశాలలు కళాశాలలకు సూచనలు జారీ చేశారు.



## గడప గడపకు బిజెపి

రామకృష్ణాపూర్,ఆగష్టు 06 (మనం న్యూస్)క్యాతనపల్లి మున్సిపాలిటి పరిధిలోని ఐదవ వార్డ్ అమరవాదిలో జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు పత్తి శ్రీనివాస్ అధ్వర్యంలో గడపగడపకు బిజెపి ప్రగతి పత్రం కార్యక్రమం నిర్వహించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తొమ్మిదేళ్ల పరిపాలనలో సాధించిన ప్రగతి పత్రాలను ప్రతి గడపకు అందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ వైస్ ప్రెసిడెంట్ జంగపల్లి మల్లయ్య,సీనియర్ నాయకులు గజ్జల వెంకన్న,క్రాంతి కుమార్,ప్రశాంత్ ,పోశం తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య పాఠశాలలోఎన్నికల అవగాహన

వేములవాడ టౌన్, ఆగస్ట్ 6, (మనం న్యూస్):వేములవాడ పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో ఆదివారం హెడ్ బాయ్, హెడ్ గర్ల్ ని ఓటింగ్ పద్దతి ద్వారా విద్యార్థులు ఎన్నుకున్నారు. ఈ ఓటింగ్ లో విద్యార్థులు తాము ఎంచుకున్న అభ్యర్థులకు ఓటు వేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సుదేష్ కుమారి మాట్లాడుతూ గత సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా ఎన్నిక నిర్వహించామనినన్నారు. విద్యార్థులే రేపటి పౌరులు, నాయకులని, అందువల్ల ఎన్నికల ప్రాముఖ్యతపై విద్యార్థులకు తెలియజేయడం జరిగిందన్నారు.సమాజంలో జరుగుతున్న అన్ని పరిణామాల్ని ఎదుర్కొనే విధంగా పిల్లల్ని తయారుచేయడమే ప్రధాన లక్ష్యంగా కార్యక్రమాలు రూపొందిస్తున్నట్లు పేర్కొన్నారు. పిల్లల్లో నాయకత్వ లక్షణాలను అలవరచుకునేలా దిశా నిర్దేశం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ మల్లంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీ విద్య, డిజిఎం లక్ష్మణ్ రావు, రీజినల్ ఇంచార్జి ముద్రకోల రాజు, ప్రిన్సిపాల్ సుదేష్ కుమారి, పిపిటి ఇంఛార్జీలు మమత, ఏఓ ఆకునూరి సుధీర్, పీఈటి లింగాల సుధాకర్ పాల్గొన్నారు.

## రాజన్నను దర్శించుకున్న రిటైర్డ్ ఐజీ టి ప్రభాకర్ రావు



వేములవాడ టౌన్, ఆగస్ట్ 6, (మనం న్యూస్): వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామిని రిటైర్డ్ ఐజీ టి ప్రభాకర్ రావు ఆదివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన రిటైర్డ్ ఐజీ ప్రభాకర్ రావుకు ఎస్పీ అఖిల్ మహాజన్ పూల మొక్క అందజేసి, స్వాగతం పలికారు. స్వామి వారిని దర్శించుకున్న అనంతరం కళ్యాణమండపంలోఅర్చకులు రిటైర్డ్ ఐజీ ప్రభాకర్ రావుకువేదోక్త ఆశీర్వచనం చేశారు.అనంతరం ఆలయ పర్యవేక్షకులు బి తిరుపతి రావు శేష వస్త్రం కప్పి, లడ్డు ప్రసాదం అందజేశారు.వారి వెంట స్థానిక డీఎస్పీ నాగేంద్ర చారి, టౌన్ సిఐ కరుణాకర్, రూరల్ సిఐ కృష్ణ కుమార్ లు ఉన్నారు.




## రోడ్డు నిర్మాణంలో వ్యాపారులకు బెదిరింపులు

### ఇష్టం సారంగా మట్టి తరలిస్తున్న


### చోద్యం చూస్తున్న అధికారులు

సుల్తానాబాద్,ఆగస్టు 06 మనం న్యూస్ : సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలో పూసాల కి వెళ్లే డబుల్ రోడ్డు నిర్మాణానికి ఎలాంటి పర్మిషన్ లేకుండా అక్రమంగా మట్టిని తరలిస్తున్నారని ఆదివారం ప్రాతికేయ సమావేశంలో సింగిల్ విండో డైరెక్టర్ గాజుల రాజమల్లు కాంగ్రెస్ నాయకులు బిరుదు కృష్ణలు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇరువైపులా కొలతలు లేకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని రోడ్డు నిర్మాణంలో కూడా ఇరువైపుల వ్యాపారులకు సమాచారం ఇవ్వకుండా వ్యాపారులను బెదిరిస్తూ అక్రమంగా తొలగిస్తున్నారని వార్డు కు సంబంధించిన నాయకుల డ్రైనేజీ వ్యవస్థలో అక్రమాలకు పాల్పడుతున్నారని ఏలాంటి పర్మిషన్ లేకుండా ఎలిగేడు మండలం ర్యాకేల్‌దేవ్‌పల్లి నుండి లక్షల విలువ గల మట్టిని అక్రమంగా రోడ్డుకు తరలిస్తున్నారని దీనిపై సంబంధింత అధికారులకు ఫిర్యాదు చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎలిగేటి రమేష్,సుంక శ్రీశైలం ప్రసాద్, పూసాల రోడ్డు వ్యాపారులు పాల్గొన్నారు.



## మేరు సంఘం నూతన కమిటి ఎన్నిక

### అధ్యక్షులుగా మంతెన శివకృష్ణ ఏకగ్రీవ ఎన్నిక



మంచిర్యాల, ఆగస్టు 6 (మనం న్యూస్): మంచిర్యాల జిల్లా తాండూర్ మండల మేరు సంఘం ఎన్నికలు తాండూర్ పట్టణం లోని సురభి ఫంక్షన్ హాల్ లో ఆదివారం రాష్ట్ర అడ్ హాక్ కమిటీ సభ్యులు మంచిర్యాల జిల్లా ఎన్నికల కన్వీనర్ గట్ల చందర్ అధ్వర్యంలో ఎన్నికల సమావేశం లో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తాండూర్ మండల మేరు సంఘం అధ్యక్షులుగా మంతెన శివకృష్ణ, ఉపాధ్యక్షులుగా మంతెన వెంకటరమణ , ప్రధాన కార్యదర్శి గా రాపర్తి శ్రీనివాస్ , కోశాధికారి గా రామగిరి చంద్రయ్య గౌరవ అధ్యక్షులుగా రామగిరి ప్రవీణ్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఎన్నికైన మంతెన శివకృష్ణ మాట్లాడుతూ మేర సంఘం సభ్యుల సంక్షేమం కోసం పాటుపడతానని సంఘ సభ్యులకు అందుబాటులో ఉంటు సంగం అభివృద్ధికి పాటుపడతానని తన ఎన్నికకు సహకరించిన మేరు సంఘం నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ ఎన్నికల నిర్వహణను శ్రీ మంతెన గట్టయ్య ,రామగిరి రాజబాబు, రాపర్తి శ్యాంసుందర్ లు పర్యవేక్షించారు.

## ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు



సుల్తానాబాద్,ఆగస్టు 06 మనం న్యూస్ : తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ ఆచార్య జయశంకర్ జయంతి వేడుకలను మండటలంలో ఘనంగా నిర్వహించారు. ఉదయం సుల్తానాబాద్ మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ ముత్యం సునీత రమేష్‌గౌడ్ ఆధ్వర్యంలో జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండలం లోని వివిధ గ్రామాలలో ఆయా గ్రామాల సర్పంచులు,ఎంపిటిసిలు జయశంకర్ జయంతి వేడుకలను నిర్వహించారు. పలు ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయంలో జయంతి వేడుకలు నిర్వహించిన అనంతరం పలువురు ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ జయశంకర్ నిత్యం తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అప్పటి ఉద్యమ నేత ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు,వెన్నంటి ఉండి తెలంగాణ సాధన లక్ష్యంగా పనిచేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు,వార్డు సభ్యులు పలువురు పాల్గొన్నారు.


# గోశాలకు స్థలం కేటాయించాలి



సుల్తానాబాద్,ఆగస్టు 06 మనం న్యూస్ : సుల్తానాబాద్‌లోని యాదవనగర్‌లోని గోమాత గోశాలను నడిపిస్తున్న మాకు స్థలాన్ని ఇప్పించాలని గోశాల నిర్వహులు కోరారు. ఆదివారం యాదవనగర్‌లోని గోశాల వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ సందర్భంగా గోశాల అధ్యక్షుడు బండారి సూర్య,ప్రధాన కార్యదర్శి నుక రాందాస్,ముఖ్య సలహాదారుడు ఆలూరి శ్రీనివాసరావులు మాట్లాడుతూ మూడు సంవత్సరాల క్రితం ఒక్క ఆవుతో మొదలైన ప్రస్థానం,వివిధ గ్రామాల రైతులు అందించిన,అక్రమంగా తరలిస్తున్న ఆవులను పోలీస్ వారు అప్పజెప్పిన ఆవులతో కలిపి సుమారుగా నలబై ఆవుల పోషణ ఆవుల పోషణ నిర్వహించడం జరుగుతుందని,క్రమక్రమంగా ఈ ఆవుల సంఖ్య పెరగడంతో కావున గోశాల ఫౌండేషన్‌కి ప్రభుత్వ స్థలాన్ని రెండు ఎకరాల అందజేయాలని ప్రభుత్వ అధికారులకు,ప్రజాప్రతినిధులకు వినతిపత్రాలని అందజేయడం జరిగిందని,కానీ వారి నుంచి ఎలాంటి సహకారాలు అందలేదు ఇప్పటికైనా గోశాలకి స్థలం అందించి,ముక్కోటి దేవతలు ఉన్న,హిందు సాంప్రదాయాల్లో ఉన్నతమైన స్థానము కలిగిన గోమాతను రక్షించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యువ సంకల్ప ఫౌండేషన్ అధ్యక్షుడు తుమ్మ రాజకుమార్,గోశాల ట్రెజరర్ బండారి భాగ్యలక్ష్మీ,గోశాల సభ్యులు పూసల శ్రీనివాస్,బండారి హరిహరన్,పెందోట పృథ్వీరాజ్,వెనిశెట్టి సదాశివం ,కామ శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం



**- ముఖ్య నాయకులు కాంగ్రెస్‌లో చేరడం అభినందనీయం**

**- ఎమ్మెల్యే,ఇసుక,మట్టి,భూములు కబ్జాలు చేసి నిండా ముంచినడు**

**- ఎమ్మెల్యే అవినీతి ఆరాచకాలను అంతం చేసేదాకా ఊరుకునేది లేదు**

**- మాజీ ఎమ్మెల్యే విజయరమణరావు**

పెద్దపల్లి,ఆగస్టు 06 (మన ప్రతినిధి) : పెద్దపల్లి పటటణ కేంద్రంలోని ఆర్‌కె గార్డెన్స్‌లో ఆదివారం పెద్దపలిల మాజీ శాసనసభ్యులు,టీపీసీసీ ఉపాధ్యక్షులు చింతకుంట విజయరమణరావు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయరమణారావు మాట్లాడుతూ పెద్దపల్లి నియోజకవర్గంలోని మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు,బిఆర్ఎస్ పార్టీకి చెందిన పెద్దపల్లి మాజీ మున్సిపల్ చైర్మన్ ఎల్.రాజయ్య,బొద్దినేని వామన్‌రావు,గంట రమేష్,కలవేణి మహేందర్,కుప్పల శ్రీనివాస్‌లతో పాటు సర్పంచ్‌లు,ఎంపీటీసీలు, ఉపసర్పంచ్‌లు ,మాజీ సర్పంచ్‌లు,ఎంపీటీసీలు,వార్డ్ సభ్యులు కుల సంఘాల అధ్యక్షులు,ప్రజాప్రతినిధులతో పాటు వందలాది మంది బిఆర్ఎస్,బిజెపి పార్టీల నుండి రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరిన సందర్భంగా ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ పార్టీలోకి స్వాగతం సుస్వాగతం,శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి జరగుతుంది అని పెద్దపల్లి నియోజకవర్గంలోని బిఆర్ఎస్, బిజెపి పార్టీలకు చెందిన ముఖ్య నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరినందుకు చాలా సంతోషంగా ఉంది అని,స్థానిక ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అవినీతి అరాచక పాలన అంతం చేయడానికి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చినందుకు కృతజ్ఞతలు అలాగే స్థానిక ఎమ్మెల్యే భూములు కబ్జాలు చేస్తూ అలాగే ఇసుక,చెరువుల మట్టి మాఫియా చేస్తూ నియోజకవర్గానికి అన్ని విధాలుగా ముంచుతున్నారు అని మండిపడ్డారు. గ్రామాలలో వేసే విధిదీపాల నుండి గుండమ్మ చెరువు దాకా స్థానిక ఎమ్మెల్యేనే కాంట్రాక్టర్ అవతారం ఎత్తి,స్థానిక ప్రజాప్రతినిధులు లాభపడకుండా,ఒక్క పనికూడా వారు చేసుకోకుండా అన్ని విధులు తన జేబులోనే వేసుకుంటున్న స్థానిక ఎమ్మెల్యే దాసరిపై మండిపడ్డారు. నియోజకవర్గ ప్రజాప్రతినిధులు ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తూ,తానే నియంతల వ్యవహరిస్తూ రాక్షస ఆనందాన్ని అనుభవిస్తున్నాడని దాసరిపై మండిపడ్డారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీలో చేసిన మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు,పెద్దపల్లి మాజీ మున్సిపల్ చైర్మన్ రాజయ్యలపై బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్స్ చేస్తున్న ఆరోపణలు సరికాదని,వారు అధికారంలో ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి ఏంటో తెలుసుకొని మాట్లాడాలని అన్నారు. ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి భూకబ్జాలు అన్ని కలెక్టర్ ని కలిసి నివేదిక అందించి సర్వే చేసేలా ఫిటిషన్ అందిస్తామని హెచ్చరించారు. పెద్దపల్లి నియోజకవర్గంలో ఎంతోమంది గొప్పగొప్ప ఎమ్మెల్యేలను చూసాము కానీ ఈ ఎమ్మెల్యే అవినీతికి కేరఫ్ అడ్రస్ గా నిలిచారు అని అన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరు కలిసి కట్టుగా కృషి చేయాలనీ,పెద్దపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడం ఖాయం అని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు తదితరుల పాల్గొన్నారు.

# నిజామాబాద్

## మహాకవి దాశరథి జయంతి వేడుకలు



నిజామాబాద్ ఆగస్ట్ 06,(మనం న్యూస్): స్థానిక ఖిల్లా జైలులో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో మహాకవి దాశరథి 99వ జయంతి వేడుకలను ఘనంగా జరిపారు.కోటి రతనాల వీణ నా తెలంగాణ అనే గొప్ప పదాన్ని దాశరథి ఇదే జైలులో రాసారని జాగృతి శ్రేణులు గుర్తు చేశారు. వట్టికోట అళ్వారు స్వామి తో కలిసి దాశరథి ఖిల్లా జైలులో 3 నెలలు శిక్షను అనుభవించిన సమయంలో పళ్ల తోముకునే బొగ్గుతో జైలు గోడల పై రజాకార్ల నిరంకుశత్వానికి వ్యతిరేకంగా కవితలను రాసారని గుర్తు చేశారు. తొలి మలి దశ ఉద్యమాల్లో దాశరథి మాటలు పాటలు ఎందరో ఉద్యమకారులకు స్పూర్తిని కలిగించిందన్నారు. ఈ కార్యక్రమంలో భారత జాగృతి రాష్ట్ర కార్యదర్శులు లక్ష్మీనారాయణ భరద్వాజ్, నరాల సుధాకర్, అపర్ణ, పులి జైపాల్, పంచ రెడ్డి మురళి, తిరుమల శ్రీనివాస్ ఆర్య, సందీప్, ఆకాష్, విక్కీ, సంపత్, పాల్గొన్నారు

## మహిళపై కత్తితో దాడి

**కసాబ్ గల్లీలో వెలుగు చూసిన ఘటన**

**పరారీలో నిందితుడు**



నిజామాబాద్ క్రైమ్ ఆగస్టు 06 (మనం న్యూస్): వివాహితర సంబంధానికి ఒప్పుకోలేదని మహిళపై కత్తితో దాడికి పాల్పడ్డ సంఘటన నిజామాబాద్ జిల్లా కేంద్రం లో ఆదివారం ఉదయం చోటుచేసుకుంది.2 టౌన్ అశోక్ తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. నగరంలోని కసాబ్ గల్లికి చెందిన స్వాతి, నీలేశ్ అని వ్యక్తితో వివాహతర సంబంధం పెట్టుకుంది. చిన్న పాటు మనస్పర్ద లు ఏర్పడ్డాయి. తన భర్తను వదిలి నా వద్దకు రావాలంటూ తరచూ స్వాతిని నిలేష్ బెదిరించేవాడు. మహిళ ససేమిరా ఒప్పుకోకపోవడంతో ఆదివారం ఉదయం కసాబ్ గల్లీలో ఒంటరిగా ఉన్న స్వాతి పై నీలేష్ కత్తితో దాడికి పాల్పడ్డాడు. శరీరంపై కత్తితో నాలుగు పోట్లు పొడవడంతో స్వాతి గట్టిగా కేకలు వేస్తూ కిందికి పడిపోయింది. స్థానికులు అక్కడికి చేరుకోగా నిలేష్ అక్కడ్నుంచి పరారయ్యాడు. స్వాతికి తీవ్రమైన రక్తస్రావం కావడంతో హుటా హుటిన చికిత్స నిమిత్తం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఘటన స్థలానికి చేరుకున్న టూ టౌన్ ఎస్ఐ అశోక్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. వివాహితర సంబంధమే ఈ ఘటన కారణమని ఆయన వెల్లడించారు. ప్రస్తుతం మహిళ పరిస్థితి విషమంగా ఉందని ప్రభుత్వాసుపత్రి వైద్యులు తెలిపారు. స్వాతికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. నీలేష్ నాందేడ్ కు చెందిన వ్యక్తిగా పోలీసులు గుర్తించారు.

## 92 శాతం ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ



నిజామాబాద్, ఆగస్ట్ 06,(మనం న్యూస్): జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా గురువారం మాత్రల పంపిణీ కార్యక్రమంలో భాగంగా నిజామాబాద్ జిల్లాలో మొత్తం అర్హులైన విద్యార్థులు- 4లక్షల 41వేల 338మంది 4లక్షల6వేల408 మంది విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ 92% శాతం పూర్తి చేశామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం సుదర్శనం తెలిపారు.ఈ సంధర్భంగా డాక్టర్ ఎం సుదర్శనంమాట్లాడుతూ మాత్రలు వేసుకొని విద్యార్థులకు ఈ నెల10న మిగతా ఎనిమిది శాతం మంది విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేసి 100శాతం కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామని డాక్టర్ సుదర్శనం తెలిపారు.

# జోరుగా అక్రమ ఫైనాన్స్‌ల దందా..

మొదటి పేజీ తరువాయి..

రూ.కోట్లకు పడగలెత్తుతున్నారు.

అక్రమవడ్డీ వ్యాపారం ఇలా...

చేతిలో లెక్కకు మించి డబ్బులున్న వారు చిరు వ్యాపారులు, దుకాణదారులకు వడ్డీకి డబ్బులిస్తుంటారు. రూ.10వేల నుంచి మొదలుకొని రూ.3 లక్షలు వరకు అందిస్తుంటారు. రూ.5 నుంచి రూ. 10 చొప్పున వడ్డీతో డబ్బులు ముట్టేలా వంద రోజులు గడువు పెడతారు. మొదటనే రూ.10వేలు తీసుకుని రూ.90వేలు అప్పగిస్తారు. ఇచ్చిన డబ్బుకు రోజుకు కొంత చొప్పున వంద రోజుల వరకు వసూలు చేస్తారు. ఇలా సిరిసిల్లలో దాదాపు వందల మంది వడ్డీ వ్యాపారం నిర్వహిస్తున్నారు.

### ఎలాంటి అనుమతులు లేకుండానే దందాలు

నిబంధన ప్రకారం చిట్టీలు, ఫైనాన్స్ దండా నిర్వహించు కోవడానికి రిజిస్ట్రేషన్ల శాఖ నుంచి ముందుగానే అనుమతి పొందాల్సి ఉంటుంది. చిట్టీల నిర్వహణకు సంబంధించి పూర్తి సమాచారంతో అధికారులకు దరఖాస్తు చేసుకుంటే పరిశీలన జరిపి అనుమతిని ఇస్తారు. ఫైనాన్స్ దందాకు కూడా ఇదే మాదిరిగా అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. అయితే రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలో విచ్చలవిడిగా అక్రమ వ్యాపారాలు నిర్వహించుకుంటూ కొందరు సొమ్ము చేసు కుంటున్నారు. ప్రభుత్వ నుండి ఇలాంటి అనుసుతులు తీసుకోకుండానే యదేచ్ఛగా వ్యాపారాలు చేసుకుంటున్నారు.

### పట్టించుకోని అధికారులు... బలైపోతున్న అమాయకపు ప్రజలు....

రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలో ఫైనాన్స్ వ్యాపారులు ఎక్కువగా చిట్టీలు నడుపుతూ లక్షలాది రూపాయలు సొమ్ము చేసుకుంటున్నారు. ఇంత జరుగుతున్నా అధికా రులు పట్టించుకోకపోవడం గమనార్హం. వ్యాపారులు 20 నెలల చొప్పున చిట్టీ ఇస్తారు. రూ.5 వేలు తీసుకుంటే రూ.6వేలు వసూలు చేస్తారు. ఒకవేళ డబ్బులు వెళ్లకపోతే తీవ్ర ఇబ్బం బ్బందులకు గురి చేస్తున్న పరిస్థితిలు కనబడుతున్నాయి. దీంతో పేదలు ఆర్థికం, మానసికంగా తీవ్ర ఆందో ళనకు గురవుతూ చిట్టీలు కట్టలేక, కుటుంబాన్ని పోషించులేక నానా తంటాలు పడుతున్నారు.ప్రభుత్వం అందించే రుణాలపై పేదలకు పూర్తి అవగాహన కల్పించడంలో అధి కారులు పూర్తిగా విఫలమవుతున్నారు. రైతులకు వ్యాపారులు సాగు కోసం రైతులకు బ్యాంకులు ఇచ్చే రుణం సరిపోక, కౌలు చేసుకునే రైతులకు బ్యాంకురుణం రాకపోవడంతో దీన్ని లక్ష్యంగా చేసుకుంటున్న వ్యాపారులు వారిని ఆసరాగా చేసుకుని సాగు సమయంలో డబ్బులు ఇచ్చి అధిక వడ్డీ వసూలు చేస్తున్నారు. దీంతో ఆయామకపు ప్రజలు, రైతులు మాన సికంగా నలిగిపోతున్నారు. అవగాహన లేక మహిళలకు స్వయం ఉపాధి కోసం ప్రభుత్వం రుణాలు మంజూరు చేసి ఆర్థిక అభివృద్ధి సాధించేందుకు ఏర్పాట్లు చేసింది. కానీ గ్రామాల్లో సరైన అవగాహన లేక ఫైనాన్స్ వ్యాపారులను ఆశ్రయిస్తూ ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నారు. ప్రతి గ్రామంలో మహిళా సంఘాల సభ్యులకు రుణాలు అందించడానికి చర్యలు చేపట్టాల్సి ఉండగా అధికారులు నిర్లక్ష్యం వహిస్తుండటంతో వ్యాపారులు ఇదే అదునుగా చేసుకొని వ్యాపారం కొనసాగిస్తూ లక్షల రూపాయలు కూడబెట్టుకుంటున్నారు. ప్రస్తుతం ఫైనాన్స్ వ్యాపారం. గుట్టుచప్పుడు కాకుండా గ్రామాల్లో చాపకింద నీరులా కొనసాగుతూనే ఉంది. అధిక వడ్డీతో పాటు డాక్యు మెంటేషన్ చార్జీలు అధికంగా రుద్దు తున్నారు. ఇంత జరుగుతున్నా అధికారులు మాత్రం పట్టించుకోవడంలేదనే ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గ్రామంలో అవగాహనా సదస్సులు ఏర్పాటు చేసి వ్యాపారుల ఆగ చాలను అరికట్టాల్సిన ప్రజలు కోరుతున్నారు.

మనం
జనం కోసం... అక్షర యజ్ఞం...
తెలుగు దినపత్రిక

కావలెను

'మనం' తెలుగు దినపత్రికకు ఈ దిగువ పేర్కొన్న సర్కిల్స్ పరిధిలో విలేకరులుగా పనిచేసేందుకు ఉత్సాహవంతులు కావలెను. చక్కటి రాత, తెలుగుభాషపై పట్టు ఉండి ఆసక్తి గల వారి నుంచి దరఖాస్తులు కోరబడుతున్నవి.

కావలసిన ప్రాంతాలు :

మంచిర్యాల జిల్లా: మంచిర్యాల, చెన్నూర్, బెల్లంపల్లి, నస్పూర్, హాజీపూర్, లక్షెట్టిపేట్, దండెపల్లి, జన్నారం, కోటపల్లి, వేమనపల్లి, జైపూర్, భీమారం, కన్నెపల్లి, నెన్నెల్, భీమిని, తాండూర్, కాసిపేట,

ఆసిఫాబాద్ జిల్లా: కాగజ్‌నగర్, సిర్పూర్(టి), కౌటాలా, చింతలమానెపెల్లి, పెంచికలపేట్, బెజ్జూరు, దహేగాం, రెబ్బెన. వాంకిడి, జైనూర్, కెరమెరి, సిర్పూర్(యు), తిర్యాని.

మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

నిర్మల్ జిల్లా: నిర్మల్, ముధోల్, ఖానాపూర్ నియోజక వర్గాలు మరియు మండలాల వారిగా

ఆదిలాబాద్ జిల్లా: అదిలాబాద్, బోథ్ నియోజక వర్గాలు మరియు మండలాల వారిగా

మనం
జనం కోసం... అక్షర యజ్ఞం...
తెలుగు దినపత్రిక

పూర్తి వివరాలకై సంప్రదించవలసిన ఫోన్ నం:
సెల్ : 96666 99086, 83339 98076